# Hon'ble Vice-Chancellor Press Meet on Ball Badminton Tournament - 2017-18

**03-02-2018**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 3వ తేదీ అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు సంబంధించి విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు ఈ టోర్నమెంటకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్‌లో ద్రావిడ విశ్వవిద్యాలయం భాగమైనందున ఈ టోర్నమెంటు 2014లో మొదటి సారిగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆ సమయంలో టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడంతో మరళా ఇప్పుడు 2018లో ద్రావిడ విశ్వవిద్యాలయంలో టోర్నమెంటును నిర్వహించేందుకు అవకాశం దక్కిందన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంటులో ఏ క్రీడాకారిణికి ఇబ్బంది లేకుండా ట్రాన్స్‌పోర్టేషన్, బస, భోజనం, ఆరోగ్యం అన్ని విషయాల్లో తగు జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో దేశ వ్యాప్తంగా 80 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రతి జట్టుకు పది మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొనడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రెఫరీలు (అంపైర్లు) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నుండి పాల్గొంటారన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి 13 జట్లు, తమిళనాడు నుంచి 16 జట్లు, కర్ణాటక నుంచి 12 జట్లు, తెలంగాణ నుండి 3 జట్లు, కేరళ నుండి 5 జట్లు, మధ్యప్రదేశ్ నుంచి 2 జట్లు, ఒడిస్సా నుంచి 3 జట్లు, పంజాబ్ నుండి 3 జట్లు, హర్యానా నుండి 4 జట్లు, ఉత్తరప్రదేశ్ నుండి 2 జట్లు, బీహార్ నుండి 2 జట్లు, రాజస్థాన్ నుండి 1 జట్టు, గుజరాత్ నుండి 1 జట్టు, పశ్చిమ బెంగాల్ నుండి 2 జట్లు, మహారాష్ట్ర నుండి 6 జట్లు, ఛత్తీస్‌ఘడ్ నుండి 3 జట్లు, ఢిల్లీ నుండి 1 జట్టు మొత్తం 80 జట్లు పాల్గొనడం జరుగుతుందన్నారు.

ఈ టోర్నమెంటు ప్రారంభ కార్యక్రమం ఫిబ్రవరి 5వ తేదీ ఉదయం 9.30 గంటలకు పోలీసు బ్యాండ్ మరియు బాల్ బ్యాడ్మింటన్ జట్ల మార్చ్‌ఫాస్ట్‌తో అగరం క్రాస్ నుండి ఓపెన్ ఆడిటోరియం వరకు సాగుతుందని తెలిపారు. తదుపరి పోటీలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖా మంత్రి (హెచ్‌ఆర్‌డి) గంటా శ్రీనివాసరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథి ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు గారు, గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ పూర్వ ఛైర్మన్ పి.ఆర్.మోహన్ గార్లు పాల్గొనడం జరుగుతుందన్నారు. మరొక గౌరవ అతిథిగా పీఈఎస్ విద్యా సంస్థల ఛైర్మన్, కర్ణాటక రాష్ట్ర మాజీ ఎమ్మెల్సీ డా.దొరస్వామి నాయుడు గారు పాల్గొనంటారన్నారు.

ఈ టోర్నమెంటు ముగింపు సమావేశం ఫిబ్రవరి 9వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు జరుగుతుందన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర లా అండ్ జస్టిస్, స్కిల్ డెవలప్‌మెంట్, యూత్, స్పోర్ట్స్, ఎన్‌ఆర్‌ఐ ఎమ్‌పవర్‌మెంట్ & రిలేషన్స్ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు, విశిష్ట అతిథిగా చిత్తూరు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.ఆర్.రాధిక గారు, గౌరవ అతిథిగా ద్రవిడ వర్సిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్ గార్లు పాల్గొంటారన్నారు. ఈ ముగింపు సమావేశంలోలో భాగంగా గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టోర్నమెంట్ ప్రెస్ కమిటీ కన్వీనర్ డా.డి.ఉదయ కుమారి, వర్సిటీ పి.ఆర్.ఓ డా.యం.హరికృష్ణ, సభ్యులు టి.వెంకటస్వామి, డా.భూక్య తిరుపతి పాల్గొన్నారు.